విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల  శనివారం 7 సెప్టెంబర్ 2024  పేజీలు : 4 వెల : 2.00


## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు
# ప్రభుత్వం ముమ్మర కసరత్తు




**మన వార్త** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా తయారీకి స్టేట్ ఎలక్షన్ కమిషన్ (ఎస్ఈసీ) రీషెడ్యూల్ రిలీజ్ చేసింది. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా గతంలో ఇచ్చిన షెడ్యూల్ ను సవరించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి గురువారం కొత్త షెడ్యూల్ ప్రకటించారు. వాస్తవానికి గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గత నెల 21న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. దాని ప్రకారం ఈ నెల 6న ముసాయిదా, 21న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలి. కానీ రాష్ట్రంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాల్లోని అధికార యంత్రాంగం, క్షేత్రస్థాయి సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. ఇదీ సవరించిన షెడ్యూల్.. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. దాన్ని గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ నెల 18న జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. 19న మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఈ నెల 14 నుంచి 21 వరకు ఓటర్ల జాబితా ముసాయిదాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. 26న జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో అభ్యంతరాలను పరిష్కరిస్తారు. 28న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారు.

## భద్రతా సిబ్బంది అప్రమత్తతతో
# ఏపీ సీఎం కు తప్పిన ప్రమాదం



**మన వార్త** ఏపీ సీఎం చంద్రబాబు పెను ప్రమాదం నుంచి త్రుటిలో బయటపడ్డారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు గురువారం ఆయన విజయవాడలోని మధురానగర్, దేవీనగర్ ప్రాంతాలకు వెళ్లారు. దేవీనగర్ ప్రాంతంలో బుడమేరు ప్రవాహ ఉధృతిని పరిశీలించేందుకు అక్కడే ఉన్న రైల్వే బ్రిడ్జిపైకి ఎక్కారు. అయితే, సీఎం బ్రిడ్జిపై ఉన్న సమయంలోనే సింగిల్ ట్రాక్‌పైకి ఎక్స్‌ప్రెస్ రైలు దూసుకువచ్చింది. ఈ విషయాన్ని ముందుగా గుర్తించలేక పోయిన అధికారులు.. రైలు శబ్దం వినిపించగానే హడలెత్తిపోయారు. ఆ వెంటనే హుటాహుటిన అప్రమత్తమై.. సీఎం చంద్రబాబును బ్రిడ్జికి ఉన్న ర్యాంపుపైకి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న లైన్‌మెన్ ఎర్రజెండా చూపించడంతో రైలు డ్రైవర్ వేగాన్ని తగ్గించి ముందుకు సాగారు. అయితే, సీఎం నిలబడిన ప్రదేశానికి 3 అడుగుల దూరం నుంచి రైలు వెళ్లిపోయింది. ట్రైన్ వెళ్లిన అనంతరం సీఎం రైల్వే బ్రిడ్జి నుంచి వెలుపలికి రావడంతో అప్పటి వరకు టెన్షన్ పడిన భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# ములుగు జిల్లా ఏజెన్సీలో హై అలర్ట్




**మన వార్త** ములుగు జిల్లా ఏజెన్సీలో హై అలర్ట్ ప్రకటించారు పోలీసులు.. అడవులను జల్లెడ పడుతున్నారు. సెప్టెంబర్ 5న జరిగిన భారీ ఎన్ కౌంటర్ నేపథ్యంలో తెలంగాణ చత్తీస్ ఘడ్ సరిహద్దులో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. అనుమానిత వ్యక్తుల వివరాలు ఆరా తీశారు. తాడ్వాయి, మంగపేట, వెంకటాపురం, ఏటూరునాగారం, వాజేడు మండలాల్లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఎన్ కౌంటర్ లో ఎవరైనా మావోయిస్టులు తప్పించుకున్నారా అనే కోణంలో తనిఖీలు చేస్తున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ఏజెన్సీ గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సెప్టెంబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథ పాలెం అటవి ప్రాంతాంలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మీృతి చెందిన సంగతి తెలిసిందే.. మృతుల్లో ఒక మహిళా నక్సలైట్ ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ సహాయం



**మన వార్త** భారీ వర్షాలు, వరదలకు గురైన రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ సహాయాన్ని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కలిపి రూ. 3,300 కోట్లను ప్రకటించింది. తక్షణ సహాయ చర్యల కోసం నిధులు విడుదల చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది . వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు వీటిని విడుదల చేసింది. ముఖ్యంగా ఏపీలోని విజయవాడ, పరిసర ప్రాంతాల్లో జరిగిన విపత్తుపై కేంద్రం చలించింది. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన నష్టంపై ఆరా తీసిన కేంద్రం నిధులు విడుదల చేసింది.

## భక్తులకు అందుబాటులో
# తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం





**మన వార్త** తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డులంటే భక్తులకూ ఎంతో ఇష్టం. అయితే భక్తుల ఇష్టాన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారీలు అడ్డదారి తొక్కుతున్నారు. వీరికి అడ్డుకట్ట వేయడంతోపాటు, భాగ్యనగరంలోని అందరి భక్తులకు లడ్డూను అందుబాటులోకి తెచ్చేలా.. తిరుమల తిరుపతి దేవస్థానం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఇన్నాళ్లు వారంలో ఒకరోజే అందుబాటులో ఉండే తిరుపతి లడ్డూ ఇకపై అన్ని రోజులు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని హిమాయత్?నగర్?టీటీడీ దేవాలయం ఇన్?స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, నిరంజన్ తెలిపారు. ఇక నుంచి ప్రతిరోజూ హైదరాబాద్?నగర భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హిమాయత్?నగర్, జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు(టీటీడీ)లో రూ. 50కే లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఇప్పటివరకు కేవలం శని, ఆదివారాల్లో మాత్రమే లడ్డూలు విక్రయించేవారు. ఇక నుంచి ప్రతిరోజూ భక్తులకు లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉండనుంది. భక్తులకు అందుబాటులో.. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కావాలనే భక్తులు దళారులను ఆశ్రయించకుండా ఉండేందుకు టీటీడీ స్థానిక ఆలయాలతోపాటు సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు ప్రారంభమైంది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి లోని కోదండరామ స్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, అప్పలయాగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట లోని కోదండరామ స్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లిహిల్స్ టీటీడీ దేవాలయం, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, అమరావతి,రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో లడ్డూలు విక్రయాలు ప్రారంభమయ్యాయి. దీంతో స్వామివారి ప్రసాదం భక్తులకు మరింత చేరువైనట్లైంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడి
# ఫస్ట్ రియాక్షన్



**మన వార్త** తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా.. తన నియామకంపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'నాపై అత్యంత నమ్మకంతో నాకు కీలకమైన టీపీసీసీ అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు. ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంట్ ప్రతి పక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సి వేణుగోపాల్, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు, డీసీసీ అధ్యక్షులకు, పార్టీ కోసం అనునిత్యం పాటు పడుతున్న నాయకులకు, కార్యకర్తలకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. పార్టీ అప్పగించిన ఈ గొప్ప బాధ్యతలను చిత్తశుద్ధితో అంకిత భావంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తాను. నిరంతరం కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసి రాష్ట్రాభివృద్ధికి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తా. ఇంతకాలం నాకు అన్ని రకాలుగా సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు. నాకు పదవి రావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు' అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటన విడుదల చేశారు.

# అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చండి



**-అదుపు లేకుండా అక్రమ కట్టడాలు...**
**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు...**
**-అవినీతికి అలవాటు వడుతూ విచ్చలవిడిగా పర్మిషన్లు**

ఎల్బీ నగర్ జోన్ పరిధిలో గల న్యూ గాయత్రి నగర్ లో స్టిల్ ం 2 పర్మిషన్లు తీసుకొని స్టిల్ం3 నిర్మిస్తూ 2 భవనాలను పక్కపక్కనే కడుతున్నారు.ఈ అక్రమ నిర్మాణంపై చర్య తీసుకోవాలని మేం మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నాం.వివరాల్లోకి వెళ్తే న్యూ గాయత్రీ నగర్ లో అక్రమ నిర్మాణం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.నిర్మాణదారుడు శ్రీధర్ స్వయంగా తాను ఎల్బీ నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేస్తున్నారు.అధికారుల అండదండలతోనే ఈ అక్రమ నిర్మాణాలను కడుతున్నాడు.అయితే ఆ నిర్మాణం పర్మిషన్ ఒకల ఉంటే నిర్మాణం మరోలా ఉంటుంది.జి.హెచ్.ఎం.సి నిబంధనలను ఉ ల్లంఘించి ఒకే కట్టడంగా నిర్మించమే గాక ఇచ్చిన అనుమతికిమించి స్టీల్ట్ - 3 గా భవనాలను నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు కావచ్చు మున్సిపల్ కమిషనర్ కావచ్చు అందరూ అవినీతిలో భాగస్వామ్యం అవుతున్నారు.అధికారులకు ముడుపులు ముట్టకుంటే ఆ భవనాన్ని వెంటనే కూల్చేయాలి అని మీడియా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంత మాత్రమే కాకుండా **TSB PASS** చట్టం ప్రకారం ఈ ఫిర్యాదును అనుసరించి పైన పేర్కొన్న భవనాలను తనికీలు చేసి తగిన చర్యలు తీసుకోగలరని అలాగే అక్రమ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యంవహిస్తున్న ముషిరాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులను విచారించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించుకుంటున్నాం.

## ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం




**వేములవాడ సెప్టెంబర్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ:విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావించి 60 వసంతాలు ఆయన సందర్భంగా స్థానిక గాయత్రి మాత ఆలయంలో వివిధ కుల సంఘాలు, ధార్మిక సంస్థలు ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా రుద్రోజు స్వరూప మాట్లాడుతూ విశ్వంలో ఉన్నటువంటి హిందువుల సంఘటితంకోసంమతమార్పిడులు,గోవధ,లవ్ జిహాద్ నిర్మూలించడం గురించి మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కర సేవకులు ఘర్ష కుర్తి వెంకటేశ్వర్లు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు ,నాగుల రాము గౌడ్,కొక్కో గోపాలకృష్ణ,చందనంరాజేష్ ,సనుగుల భాస్కర్, చేకూర్తి నవీన్, ఉడుతల బాలు మామిళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ



**వేములవాడ సెప్టెంబర్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 75వ రోజు సందర్భగా వాడ్లకొండ సంతోష్ జ్ఞాపకార్థం మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శ్రన్షాయ్ మౌర్య, కొండ కనుకయ్య కళావతి, గంగపురం భారత్వాజ్(సూరజ్ టైలర్) సహకారాలతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండీ రాజు, తోట లహరి రాజేష్, కొడిముంజ చందు, వేణు, బల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమం వెంటిలేటర్ పై చికిత్స



**సెప్టెంబర్ 6( మన వార్తా ప్రతినిధి )**
సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. ఈ మేరకు ఆయనకు వెంటిలేటర్పై చికిత్స అందజేస్తున్నట్లుగా ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. ఇటీవలే న్యూమోనియ తో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు ఆగస్టు 19న ఎయిమ్స్ లోని ఎమర్జెన్సీ విభాగంలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల పర్యవేక్షణలో ఐసీయూ (%×జఖ%)లోచికిత్సఅందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని ఎయిమ్స్ వర్గాలు తెలిపాయి

## శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవ బ్రోచర్ ఆవిష్కరణ...



**వేములవాడ సెప్టెంబర్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**వేములవాడ పట్టణం లోని శ్రీ ఆర్యవైశ్య అభ్యుదయ సంగం మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస కల్యాణ మండపం లో నిర్వహించ బోయే గణేష్ నవరాతరోత్సవ బ్రోచర్ ను ఉత్సవ కమిటీ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త నగబోతు రవీందర్ జ్యోతి దంపతులు ఆవిష్కరించారు. తరువాత నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాతరోత్సవాలను దాతల సహకారం తో అంగరంగ వైభావంగా నిర్వహిస్తునట్టు నిర్వాహకులు తెలియచేసారు. అలాగే ప్రతి రోజు ఉదయం అభిషేకం సాయంత్రం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. అని అలాగే 15 వ తేదీ ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు శివపార్వతుల మరియు గణపతి సిద్ది బుద్ది కళ్యాణం అంగరంగ వైభావంగా నిర్వహిస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో వాసవి అభ్యుదయ సంఘ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ మంజుల , ఉత్సవ కమిటీ అధ్యక్షులు తాటికొండ పవన్ వాణి , మహిళా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు మంచాల సౌజన్య రాజశేఖర్, యాద సంతోష్, జిల్లా వేణు, గందె నాగరాజు, కట్కూరి సంతోష్, ఎర్ర మనీష్,జిల్లా హాసిని, యాద శ్వేతా, అనురాధ, విద్య తదితరులు పాల్గొన్నారు.

## గరీబ్ పేట గ్రామం నుండి ఎమ్మెల్యే సమక్షంలో కుటుంబాలు సిపిఐ లో చేరిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 6 (మన వార్తా ప్రతినిధి )**
కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారధ్యంలో గరీబ్ పేట గ్రామం నుండి సిపిఐ లో చేరారు చేరిన వారిలో నున్న లక్ష్మయ్య, ఎనక బిక్షమయ్య, బత్తుల కొండయ్య, నున్న నగేష్, పద్దం సత్యం,హమాలి కార్మికులు మర్రి లింగయ్య, కసన బోయిన ఉప్పలయ్య, మర్రి మల్లికార్జున్,వారితో పాటు 49కుటుంబాలు వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా వారితోపాటు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు, గరీబ్ పెట్ శాఖ కార్యదర్శి బి రాంబాబు,సిపిఐ వార్డు మెంబర్లు కంచర్ల జమలయ్య,భూక్యా శ్రీనివాస్,పిడుగు,నాయకులు జక్కుల రాములు, కుమారి హనుమత్,మాజీ ఎంపీటీసీ గణేష్,చారి,రాములు,జోసఫ్, తదితరులు పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాల పూర్తి వివరాలు అందించాలి




**-ఎస్ఐ కాశినాథ్...**
**జహీరాబాద్, సెప్టెంబర్ 6 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ పట్టణ పరిధిలో నిర్వహించే గణేష్ ఉత్సవాల పూర్తి వివరాలు పోలీసులకు అందించాలని పట్టణ ఎస్ఐ కాశినాథ్ సూచించారు. వినాయకుణ్ణి కూర్చో బెట్టు స్థలము, విగ్రహం వివరాలు, నిమజ్జన వివరాలు మరియు నిర్వాహకుల వివరాలు పోలీస్ పోర్టల్ లింకు ద్వారా ఫారం నింపి, సబ్మిట్ అయిన తర్వాత ప్రింట్ కాఫీనీ తప్పనిసరి పోలీస్ స్టేషను లో సమర్పించాలని గణేష్ మండపాల నిర్వాహకులతో కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అపూర్వ సన్మానం అందుకున్న రాంతీర్థ్ నర్సిములు




**జహీరాబాద్, సెప్టెంబర్ 6 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ఉత్తమ ఉ పాధ్యాయుడిగా ఎన్నికైన రాంతీర్థ్ నర్సిములు కు అరుదైన సన్మానం దక్కింది. వృత్తి పరంగా ఉపాధ్యుడైన రాంతీర్థ్ నర్సిములు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టీ, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా, ఎంతో మంది బయటి పేద పిల్లనను బడిలో చేర్పించి, వారిని విద్యావంతులను చేసే ప్రయత్నంలో తనదైన శైలిని ప్రదర్శించారు. సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాంతీర్థ్ నర్సిములను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి, ధ్రువీకరణ పత్రం, మెమెంటో ను ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌళిక సదుపాయాల కార్పొరేషన్ ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్, జిల్లా ఉన్నత అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు ఘనంగా శ్రీమంతం



**సైదాపూర్ సెప్టెంబర్ 06(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో శుక్రవారం రోజున అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో ఎండీ బషీరొదిన్ మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండా అంగన్వాడి నుంచి పంపిణీ చేస్తున్న పాలు,గుండ్లు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమం అనంతరం డ్రై డే ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, ప్రామిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్,అంగన్వాడి టీచర్ నిర్మల, ఆశా కార్యకర్తలు కోమల,స్వప్న కాంత,ఏఎన్ఎం రాజేశ్వరి, కారోబార్ మోలుగూరి సారయ్య, గర్భవతులు,బాలింతలు,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 6 (మన వార్త ప్రతినిధి)**
సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని,లాభాల్లో వాటాను కాంట్రాక్ట్ కార్మికులకు నిర్ణయించి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- %ూ×ఖజ% రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో వాటర్ సప్లై మరియు సెంట్రల్ వర్క్ షాప్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచకుండా పాలకవర్గాలు మరియు యాజమాన్యం తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నాయని అరకోర వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేయాల్సి వస్తుందని,తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలను పెంచి అమలు చేయాలని సింగరేణి కంపెనీ వేలకోట్ల రూపాయల లాభాల్లో నడుస్తుందని,ఆ లాభాలకు కారణమైన కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రబ్బాని, రమేష్, రామ్ శంకర్, కాంట్రాక్ట్ కార్మికులు గుర్రం శ్రీనివాస్, రాజు, సూర్య, ప్రసాద్, భాస్కర్, గణేష్, కృష్ణ ,విక్రం తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు తీసుకున్నట్టు నిరూపిస్తే రాజకీయాలకు స్వస్తి...



**-రసమయికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సవాల్..**
**శంకరపట్నం,సెప్టెంబర్ 06(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
పోలీసుశాఖలో పోస్టింగ్ ల పేరిట తాను డబ్బులు తీసుకున్నట్టు నిరూపించగలిగితే రాజకీయాలను నుంచి వైదొలుగుతానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. శు క్రవారం స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.ఇటీవల సీఐ పోస్టింగ్ కోసం తాను 20 లక్షల రూపాయలు తీసుకున్నట్టుగా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి డిమాండ్ చేశారు. నిరూపించలేకుంటే ఇక ముందు తప్పుడు ఆరోపణలు చేయకుండా నోరుమూసుకొని ఉండాలని, లేకుంటే తగిన శాస్తి తప్పదని ఆయన హెచ్చరించారు. ఓటమిని జీర్ణించుకోలేని బాలకిషన్ బట్టకాల్చి మీదేసే విధంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కదోవపట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సెక్రటేరియట్ కు వెళ్లేది నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించుకోవడానికే తప్ప బాలకిషన్ మాదిరిగా డబ్బుల కోసం పైరవీలు చేయడం లేదన్నారు.వరదల సమయంలో తాను గ్రామాల్లో పర్యటించానని,తోటపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనే మత్స్యకారుడు వాగులో కొట్టుకుపోయిన ప్రదేశాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించి గాలింపు చర్యలు ముమ్మరం చేయించానని,రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో వరద తాకిడికి గురైన గ్రామాలను సందర్శించామన్నారు.ఇవాళ మృతుడు లక్ష్మయ్య కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియాను అందజేసినట్టు ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు. వరదల వేళ తాను హైదరాబాద్ కే పరిమితమైనట్టుగా రసమయి సాగించిన ప్రచారంలో వాస్తవం లేదన్నారు.సీపీతో వైరం లేదుకరీంనగర్ పోలీస్ కమిషనర్ తో తనకు ఎలాంటి వైరం లేదని, సీపీ గురించి తాను తప్పుగా మాట్లాడలేదనిమంచి చేస్తే సమర్థిస్తానని, చెడు చేస్తే వ్యతిరేకిస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించండి



**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వేములవాడ సెప్టెంబర్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలో నిత్య అన్నదాన కార్యక్రమంతో పాటు పర్యావరణ పరిరక్షణ పై ప్రతి సంవత్సరము మట్టి గణపతులను పూజించండి పర్యావరణాన్ని రక్షించండి అంటూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంగమట్టి గణపతులను పట్టణ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కు దాతలు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. ట్రస్ట్ సభ్యుడు గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో మంది దాతలు ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారని, గ్రూపులో ఏదైనా పోస్ట్ చేయగానే ఎంతోమంది దాతలు ఆర్థికంగా సహకరిస్తూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొంగళ్ళ రవికుమార్, నాగుల చంద్రశేఖర్, చల్లా సత్తయ్య, మహమ్మద్ రఫీక్, పొలాస రాజేందర్, పాత సంతోష్,ప్రతాప సంతోష్, ప్రతాప నటరాజ్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, నంది సాయికుమార్, పిన్నింటి హనుమాండ్లు, దెబ్బేటి ప్రవీణ్, ఉల్లెందుల మల్లేశం, తూపుకారి శ్రీనివాస్, నగేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 06( మన వార్త ప్రతినిధి):**వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు మురికి పూర్ణిమ పట్టణ ప్రజలకు ఉచిత మట్టి వినాయకులు పంపిణీ చేశారు. సహజ సిద్ధంగా ప్రకృతిలో దొరికిన మట్టితో తయారు చేసిన వినాయకులను మాత్రమే వాడాలని అమే అన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలను వాడటం వలన వాగుల్లో,హొచెరువుల్లో, నదుల్లో ఉన్న నీరు కలుషితమై మొక్కలు, పక్షులు, జంతువులు చివరకి మనుషుల మనుగడమే ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉంది అందుకే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయకులను వాడకూడని అన్నారు. ప్రకృతిలోహొ దొరికిన సహజసిద్ధమైన మట్టితో తయారుచేసినహొవినాయకులను మాత్రమే వాడండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అని చెప్పారు.ప్రజలు చైతన్యవంతమై మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్నిహొ పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ సెక్రటరీ భాగ్యలక్ష్మి,ట్రెజరర్ రేవతి, క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందికి జరిమానాలు వెల్లడించిన ట్రాఫిక్ ఎస్ఐ



**వేములవాడ సెప్టెంబర్ 06 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు జరిమానాలు విధించినట్లు వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన సుమారు 30 మందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, దీని ద్వారా ప్రాణ నష్టంతో పాటు మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చితారని సూచించారు. ఈ సందర్భంగా పట్టుబడిన వాహనదారులు న్యాయస్థానంలో జరిమానాలు కట్టుకొని వారి యొక్క వాహనాలను తీసుకు వెళ్లాల్సిందిగా తెలిపారు.

## ఆడవాళ్ల జోలికొస్తే ఎన్ కౌంటర్ చేస్తా సూర్యాపేట కలెక్టర్



**సెప్టెంబర్ 6( మనవార్త ప్రతినిధి )**
మహిళల జోలికొస్తే నా జోలికి వచ్చినట్లే సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరికఆడవాళ్ల జోలికొస్తే ఎన్ కౌంటర్ చేస్తానని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందాల్ పవార్ హెచ్చరించారు. జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థలో మహిళా ఉద్యోగులను వేధిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తుండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.డీఆర్డీఏ ఆఫీస్ లో మహిళలపై వేధింపులు పెరుగుతుండడంతో మహిళా ఉద్యోగులు ఇటీవల కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఎంక్వైరీ చేసిన కలెక్టర్ ఒక ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు వేయగా, ఇదే శాఖలో మేనేజర్ గా పనిచేస్తున్న ప్రవీణన్ ను పంచాయతీ రాజ్ కమిషనరేట్ కు సరెండర్ చేస్తూ ఆర్డర్స్ జారీ చేశారు.అయితే జిల్లా పరిధిలోనే చర్యలు తీసుకోవాలంటూ తిరిగి డీఆర్డీఏ ఆఫీస్ కే పంపించినా ఆయనపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా పెండింగ్ లో పెట్టారు. ఈ క్రమంలో అతడు బుధవారం తనపై ఫిర్యాదు చేసిన మహిళా ఉద్యోగిని టార్గెట్ చేస్తూ మరోసారి దురుసుగా ప్రవర్తించాడు.సదరుమహిళా ఉద్యోగి మరోసారి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో డీఆర్డీఏ ఆఫీస్ కు వచ్చిన కలెక్టర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళా ఉద్యోగుల జోలికి వస్తే నా జోలికి వచ్చినట్లే, మరోసారి ఆడవారి జోలికొస్తే ఎన్ కౌంటర్ చేస్తా' అంటూ హెచ్చరించారు. మహిళా సిబ్బంది ని వేధించిన ఉద్యోగిపై క్రిమినల్ కేసులు పెట్టాలని.డీఆర్డీఏ పీడీ ని ఆదేశించారు

## అవోపా ఆధ్వర్యంలో మట్టి వినాయకుటి విగ్రహాల పంపిణీ...



**జమ్మికుంట,సెప్టెంబర్ 6( మనవార్త ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆవోపా ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. శుక్రవారం జమ్మికుంట పట్టణం లో అవోపా అధ్యక్షులు కె ఆర్ వి నరసయ్య ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను అవోపా సభ్యుల చేతుల మీదుగా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకొని. ప్రతి సంవత్సరం అవోపా ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారుచేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే అవి తొందరగా కరగవని దానితో నీటి కాలుష్యం పెరిగిపోతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులందరూ సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పోయిన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కండే నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బాదం సురేష్ బాబు,అర్థిక కార్యదర్శి కొండ్ల నగేష్ అవోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలి



**–జిల్లా అధ్యక్షులు మౌటం**

**కమలాపూర్ సెప్టెంబర్ 06(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
కమలాపూర్ మండల కేంద్రం లోని స్థానిక ముదిరాజ్ సంఘం భవనం లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు డా మౌటం కుమారస్వామీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల హనుమకొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. అట్టడుగు స్థాయి నుండి ముదిరాజులు చైతన్యవంతం కావాలని పరిపాలించబడే వారు కాకుండా పాలించే స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులని బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా స్వయంగా సోనియా గాంధీ చెప్పినట్టుగా ముదిరాజులని బీసీడీ నుండి బీసీ ఏలోకి మార్చాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ముదిరాజులని ఓట్లు వేసేవారిగానే చూస్తున్నారు తప్ప అవకాశాలు కల్పించడం లేదని ఆయన అన్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముదిరాజులు, యువకులు చైతన్యవంతులై పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వరంగల్ ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు వన్నాల కృప సాగర్ మత్స్య పారిశ్రామిక సంఘం కమలాపూర్ అధ్యక్షులు కొండ మొగిలి మాజి ఉప సర్పంచ్ మౌటం బాబు బాలాజీ. పిట్టల రవీందర్ మౌటం జయశంకర్ గంధసిరి అనిల్ మౌటం ప్రభాకర్ బండి లక్ష్మి నారాయణ మౌటం సంపత్ జేఏసీ పిట్టల సతీష్ పిట్టల లింగమూర్తి మౌటం కేదారి మౌటం శ్రీను రాంబాబు భాస్కర్ కొత్త రవి గంధసిరి శ్రవణ్ మౌటం నంబయ్య గంధసిరి రాజేష్ మౌటం రమేష్ కొండా కుమార్ మౌటం అశోక్ గుల్ల రాజు మౌటం రాకేష్ బెల్లంపల్లి కుమారస్వామి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సదస్సు జయప్రదం చేయాలి..



**–రాచపల్లి సాగర్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 06( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండల కేంద్రంలో ఈనెల 10న కరీంనగర్ పట్టణం పద్మనగర్ ఇందిరా గార్డెన్ నిర్వహించే షెడ్యూల్ ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణపై నిర్వహించే సదస్సు జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారతదేశంలోని షెడ్యూల్డు కులాల ప్రజలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగంలో రిజర్వేషన్ ల ద్వారా హక్కులను అధికారాలను కల్పించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు జనాభా పరంగా దాదాపు 80 లక్షలు మంది ఉన్నారు. ఉమ్మడిగా ఉన్న ఎస్సీ కులాలలో విద్య, ఉద్యోగ రంగాలలో మెజారిటీ ఉద్యోగాలలో కొంత మంది మాత్రమే లబ్దిపొందారు. జనాభాపరంగా ఎక్కువ శాతంలో ఉన్న మాదిగలకు విద్య, ఉద్యోగరంగాలలో సంక్షేమ పథకాలలో అన్యాయం జరుగుతుందని గ్రహించి మ%శీ%ద క్రిష్ణ మాదిగ మరియు మాదిగల షెడ్యూల్డు కులాల వర్గీకరణ చేస్తే తప్ప మాదిగలకు న్యాయం జరగదని సుమారు 30 ఏళ్ళపాటు, మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు మరియు జిల్లాలో 9 రోజుల పాటు అమరణ నిరహార దీక్ష చేసి మరియు జేలు జీవితం గడిపిన గజ్జెల కాంతం ఇంకా మాదిగ రాజకీయ నాయకులు ఎంతో మంది సుదీర్ఘ పోరాటం, ప్రాణత్యాగం చేయడం వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వాలు రాంచంద్రరావు కమీషన్ మరియు ఉషామెహారా కమీషన్లు ఎస్సీల వర్గీకరణ న్యాయమైనదని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయడం వలన మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు అందినవి. కానీ కొంతమంది. స్వార్థపరుల వలన వర్గీకరణ ఆగిపోయినది. మందక్రిష్ణ మాదిగ మరియు మాదిగల నిరంతర పోరాటం వలన భారత ప్రధాన న్యాయస్థానం (సుప్రీం కోర్టు) షెడ్యూల్డు కులాల %ూ,దీ,జ,ణ% వర్గీకరణ చేయాలని చెప్పి ఆయా రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పును ఇవ్వడం సంతోషకరం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేస్తారని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 15 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సెప్టెంబర్ 10న కరీంనగర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో షెడ్యూల్డు కులాల వర్గీకరణపై సదస్సు నిర్వహించడం జరుగుతుంది, కావున మాదిగ సోదర సోదరీమణులు మరియు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 6( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని,లాభాల్లో వాటాను కాంట్రాక్ట్ కార్మికులకు నిర్ణయించి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో వాటర్ సప్లై మరియు సెంట్రల్ వర్క్ షాప్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచకుండా పాలకవర్గాలు మరియు యాజమాన్యం తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నాయని అరకొర వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేయాల్సి వస్తుందని,తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలను పెంచి అమలు చేయాలని సింగరేణి కంపెనీ వేలకోట్ల రూపాయల లాభాల్లో నడుస్తుందని,ఆ లాభాలకు కారణమైన కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రబ్బాని, రమేష్, రామ్ శంకర్, కాంట్రాక్ట్ కార్మికులు గుర్రం శ్రీనివాస్, రాజు, సూర్య, ప్రసాద్, భాస్కర్, గణేష్, కృష్ణ ,విక్రం తదితరులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ ఆర్ కమ్యూనికేషన్ ను ప్రారంభించినా కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,06,(మన వార్త)**
ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ పరిధిలోని సంజయ్ గాంధీ వాసులు ప్రేమ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసుకున్నా పి %ూ% ఆర్ కమ్యూనికేషన్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వారి చేతుల మీదగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పాల వెంకటేష్, డాఎం అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సత్యనారాయణ, గుండు విజయ్, శ్రీనివాస్ రావు, రజాక్, అజయ్, గఫ్ఫార్,ఖలీమ్,రహీమ్,అమీర్ అలీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ తప్పనిసరి...



**-మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ .**

**జమ్మికుంట, సెప్టెంబర్ 06( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు లార్వా విడుదల చేసి దోమల పెంపుదల చేస్తుందని, దోమలు నివారించడం తప్పనిసరి అని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని దుర్గాకాలని విద్యోదయ పాఠశాల, అంబేద్కర్ కాలనీ లో నిల్వ ఉన్న నీటిలో గంబూషియా చేపలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో దోమ కాటు వల్ల విష జ్వరాలు పెరగకుండా గంబూషియా చేపలను నిల్వ ఉన్న నీటిలో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ చేపలు నిల్వ ఉన్న నీటిలో దోమలు వదిలే లార్వాలను తిని వాటిని

# కరపత్రం ఆవిష్కరణ...



**శంకరపట్నం,సెప్టెంబర్ 06(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్దతెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈనెల 10న కరీంనగర్ లోని ఇందిరా గార్డెన్స్ లో జరిగే సదస్సుకు మండలం నుండి దళిత సోదరులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ రవి, తెలంగాణ అంబేద్కర్ సంఘం మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జి దేవనూరి కిష్టయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కనకం శంకర్,క్యాదాసి భాస్కర్,మాజీ సర్పంచులు, కొండ్ర రాజయ్య, మండల కార్యదర్శి ఆరెపల్లి ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగరమండల కేంద్రంలో తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 6 మన(వార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జన్మదిన సందర్భంగా ఓమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిసిసి సభ్యుడు నాగ సీతారాములు తో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడవంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు అబిద్ వీరాపురం లక్ష్మణ్ నర్రా అజయకుమార్ బత్తుల రమేష్ బత్తుల కేశవరావు లింగం లక్ష్మయ్య మడిపల్లి శ్రీను అజ్మీర్ ఆమ్రు పోరేటి నరేష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు భద్రం వడుగు నరసింహారావు మండే శ్రీను గూగు లోతు కోటేష్ మండే కొండయ్య చింతల కోటేశ్వరరావు బైరు సాంబయ్య లోశెట్టి నాగార్జున శ్రీకాంత్ వ డుగు రాంబాబు తదితరులు పాల్గొని విజయబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## గత కొన్ని రోజులుగా వెలగని వీధిలైట్లు -హస్తవ్యస్తంగా డ్రైనేజీ మురికి కాలువలు...

**-మా సమస్యలు పట్టవా అంటున్న గ్రామ ప్రజలు...**

**సుజాతనగర్,ఆగస్టు 24 ( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో గత కొన్ని రోజులు నుండి వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో రాత్రి వేళలలో గ్రామంలో విష సర్పాలు సంచరిస్తుండడంతో ప్రజలు ఇళ్లలోంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. పంచాయతీ అధికారులకు వీధి దీపాలు ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గొల్లగూడెం గ్రామంలో వెలగని దీపాలు రోడ్లు వెంట కమ్ముకున్న చీకట్లు నిత్యం ప్రమాదాలు అవుతున్నా పట్టించుకున్న పాపాన పోలేరు గ్రామం నుండి అను నిత్యం వాహనాలు వస్తూ పోతూ పోతుంటాయి. ఇక రాత్రి అయితే రోడ్ల వెంబడి కమ్ముకున్న చీకట్లు రోడ్డు వెంట విధి దీపాలు లేక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.కాలి పోయిన దీపాల స్థానంలో అధికారులు కొత్తవి ఏర్పాటు చేయడంల లేదు నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాధుడు లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం మరుగు నీరు నిలువ ఉండడం ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితి,వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వల్ల ఇబ్బందులు పడుతున్న పరిస్థితి సుజాతనగర్ గ్రామపంచాయతీకి అతి దగ్గరలో ఉన్నటువంటి చిన్న గ్రామం గొల్లగూడెం సమస్యలను ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు గుర్తించి వారి డ్రైనేజీ సమస్య అలాగే వీధిలైట్ల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామ ప్రజలు ఈ సమస్యలను గుర్తించాలని కోరుతున్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ గా నియమించబడిన మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు

### తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి




**జమ్మికుంట, సెప్టెంబర్ 06( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ గా నియమించబడిన మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన మహేష్ గౌడ్ నియమాకం కావడం చాలా ఆనందకరమైన విషయం వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అదేవిధంగా నియామకం చేసిన సోనియా గాంధీ కి రాహుల్ గాంధీ కి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలుకు ప్రత్యేక ఏర్పాట్లు...




**వేములవాడ, సెప్టెంబర్6( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 47వ శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలుకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు తెలిపారు. ఈ శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో పట్టణ ఆర్యవైశ్య సోదర,సోదరీమణులు అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని సంఘ సభ్యులు తెలిపారు. అదేవిధంగా పురోహితుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరియు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేని కింది అశోక్, కార్యనిర్వాహక అధ్యక్షులు కొత్త అనిల్, ప్రధాన కార్యదర్శులు నరాల శ్రీనివాస్, అయిత వెంకటేశ్వర్లు, కోశాధికారి కటకం సత్యనారాయణ, కన్వీనర్లు కటకం అశోక్, మద్ది సత్యనారాయణ, మరియు చీకోటి ముక్తేశ్వర్, కటకం నాగరాజ్, గజవాడ నాగరాజ్, బాశెట్టి రాజేందర్, ఉప్పలాంచ సత్యనారాయణ,లైన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, విశ్వనాధుల శ్రీనివాస్, గుండా అశోక్, సామ బాలయ్య చిట్టి మల్ల పవన్ తాటి పెల్లి కాశీనాథం, మొరం శెట్టి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఐ సి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 06( మన వార్త ప్రతినిధి):** ఎల్ఐసి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. జీవిత బీమా సంస్థ( ఎల్ఐసి ) 68 వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్ఐసి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో తొమ్మిది పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, ద్వితీయ స్థానాన్ని శ్రీ కాకతీయ హై స్కూల్, తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎల్ఐసి జమ్మికుంట శాఖ కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ రవి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.సిఐని ఎల్ఐసి వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు.సిఐ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి క్విజ్ పోటీలు నిర్వహించిన ఎల్ఐసి వారికి అభినందనలు తెలిపారు. చదువుతోపాటు ఆటలు, సాంస్కృతి కార్యక్రమాలలో ప్రతిభ కనబరచాలని సూచించారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమాన్యుల్మాట్లాడుతూ 1956 సెప్టెంబర్ 1న అప్పుడున్న ప్రధాని నెహ్రూ ఆధ్వర్యంలో ప్రారంభించారని తెలిపారు. ఎల్ఐసి సంస్థ పూర్తిగా ప్రభుత్వ రంగం ఆధీనంలో నడుస్తుందన్నారు. దేశంలో నాలుగు జోన్లు గా విభజన జరిగి,2448 బ్రాంచీలు, 1623 శాటిలైట్స్ బ్రాంచీలు, ఒక లక్ష 11 వేల మంది ఉద్యోగులు, 13 లక్షల 50 వేల మంది ఏజెంట్లతో సంస్థ విరాజిల్లుతు తెలిపారు.యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ ప్రజలకు సేవలు అందిస్తుందని చెప్పారు.

# నేత్ర దాన అవగాహణ ర్యాలీ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 06( మన వార్త ప్రతినిధి):** 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని,సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు,యోగా గురువు మత్సగిరి నరహరి మరియు గర్రెపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని నిత్య యోగా సాధన సెంటర్లో, యోగా సాధన చేస్తున్న వారితో జమ్మికుంట పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నేత్రదానం చేద్దాం -అంధులకు చూపునిద్దాం...అవయవదానం చేద్దాం -పునర్జన్మను ప్రసాదిద్దాం...దేహదానం చేద్దాం -వైద్య విద్యకు తోడ్పడుదాం...జీతే జీతే రక్తదాన్-జాతే జాతే నేత్రదాన్..అనే స్లోగన్స్ ఇస్తూ , కరపత్రాలు పంచుతూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా యం.నరహరి మాట్లాడుతూ మనిషి బ్రతికి ఉన్నప్పుడు రక్తదానం,ఒక కిడ్నీ,కొంత భాగం కాలేయం, మహిళలు తల వెంట్రుకలు దానం చేయవచ్చున్నారు.మరణాంతరం నేత్రదానం వలన అంధులకు చూపును,అవయవ దానం వలన ఆరిపోయే బాధితులకు ఆయుష్షును, శరీర దానం వలన వైద్య పరి శోధనకు ఉపయోగపడవచ్చని అన్నారు. అంధులను చూసి అయ్యో పాపం అనకుండా నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలన్నారు.మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించకుండా ఇంటి వద్దనే ఈ కార్నియా పొరలను సేకరిస్తారన్నారు.15 లక్షల పైగా కార్నియలు అంధులు ఉండగా ఇందులో 60 శాతం మంది 12 సంవత్సరాల లోపు బాలబాలికలు ఉండడం బాధాకరమన్నారు.చనిపోయిన తర్వాత మనకు ఎందుకు ఉపయోగపడని ఈ శరీరభాగాలు మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి..



**-పట్టణ సీఐ రవి...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 06( మన వార్త ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తి భావంతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వినాయకుని మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. వినాయక చవితి పండగ సందర్భంగా గణపతి విగ్రహాలను నెలకొల్పేవారు మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కోసం బాకెట్టల్ల లో ఇసుక, నీటిని ఏర్పాటు చేయాలి, విద్యుత్ సేఫ్టి కోసం అతుకులులేని నూతన వైర్లను వాడాలని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మండపము వద్దకు పూజలకోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ తోపాటు భక్తి భావంతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. అలాగే తొమ్మిది రోజులపాటు నియమ నిష్ఠలతో గణేష్ ని పూజించి నవరాత్రులు పూర్తయిన తర్వాత ఏకకాలంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు.వినాయక మండపాల లో భక్తి పాటలు మాత్రమే పెట్టాలాలని చెప్పారు.

## జమ్మికుంట బస్టాండ్ లో నాలుగు కారు టైర్ల దొంగతనం

జమ్మికుంట బస్టాండ్ లో గల కార్గో ఆఫీస్ ముందు ఉంచిన నాలుగు కొత్త కారు టైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు కార్గో ఇంచార్జ్ బంగారి రమేష్ ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈనెల నాలుగో తేదీన హుజురాబాద్ నుండి జమ్మికుంటకు కార్గో ద్వారా నాలుగు కొత్త టైర్లు వచ్చాయని ఆ టైర్లను కార్గో కార్యాలయం ముందు ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు ఆ టైర్లను దొంగిలించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ తెలిపారు. రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వదగంటి రవి తెలిపారు.